క్లుప్తంగా

పదో తరగతి ఫలితాల్లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ


సీహెచ్ సాయి హాసిని

పాలకొల్లు అర్బన్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఆదిత్య స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ స్కూల్ డైరెక్టర్ ఎస్వీ రాఘవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సీహెచ్ సాయి హాసిని 594, వై.భవ్యహారిణి 588, ఎ.తేజశ్రీ 587, షేక్ తస్నీమ్ 587, పి.సుజన్శీయ 586 మార్కులు సాధించారని, 132 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 101 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ ఎస్వీ రాఘవరెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్.అయ్యప్పరాజు అభినందించారు.

ఉల్లంపర్రు మాంటిస్సోరి స్కూల్ విద్యార్థుల సత్తా


కర్రి హరిహర నాగరెడ్డి


అనిశెట్టి తేజ హర్షిణి

పాలకొల్లు అర్బన్: ఉల్లంపర్రు మాంటిస్సోరి స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపారని స్కూల్ డైరెక్టర్ మద్దాల వాసు తెలిపారు. కర్రి హరిహర నాగరెడ్డి 588, అనిశెట్టి తేజ హర్షిణి 581 మార్కులు సాధించారన్నారు. పరీక్షలకు హాజరైన 84 మంది విద్యార్థుల్లో 38 మంది 500 మార్కులు సాధించారని వివరించారు. విద్యార్థులను స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం రాంప్రసాద్, ప్రిన్సిపాల్ ఎస్.వసంతలక్ష్మి అభినందించారు.

ప్రభుత్వ ప్రోత్సాహంతోనే ఉత్తమ ఫలితాలు

యలమంచిలి: ప్రకృతి సహకరిస్తే పుష్పాలు వికసించినట్లు ప్రభుత్వ ప్రోత్సాహంతోనే పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఏనుగువానిలంక మాజీ సర్పంచ్, వినుకొండ రవి అన్నారు. పదో తరగతి పరీక్షల్లో యలమంచిలి మండల స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను మేడపాడులో మంగళవారం ఆయన సన్మానించారు. మట్లపాలెం పేరిచర్ల సుబ్బరాజు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని గుబ్బల మీనాక్షిని, కొంతేరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని మంచెం దేవి శివశ్రీని, దొడ్డిపట్ల హైస్కూల్ విద్యార్థి వలవల చంద్రశేఖర్‌లను రవి సత్కరించారు. ఏఎంసీ డైరెక్టర్ గుర్రాల వెంకట్రావు, ఎంపీటీసీ దేగల సూర్యప్రభ పాల్గొన్నారు.

శాంతి భద్రతలపై సమీక్ష

పెనుగొండ: నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణపై ఆచంటలోని ఆర్‌ఓ కార్యాలయంలో మంగళవారం డీఎస్పీ గంటి శ్రీనివాసరావుతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు శాంతిభద్రతల పరిరక్షణపై సమీక్ష నిర్వహించారు. 56 పోలింగ్ స్టేషన్స్‌ని క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్‌గా ప్రకటించామని వివరించారు. 135 పోలింగ్ స్టేషన్లలో లోపల బయట వెబ్ కాస్టింగ్‌కి, సీఆర్‌పీఎఫ్‌కి అభ్యర్థన పంపించామన్నారు. ఒకే ప్రాంతంలో మూడు పోలింగ్ స్టేషన్స్, 4 పోలింగ్ స్టేషన్స్ ఉంటే వెబ్ కాస్టింగ్‌తో పాటు, వీడియో గ్రఫీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. 187 పోలింగ్ స్టేషన్స్‌లోనూ వెబ్ కాస్టింగ్ సదుపాయానికి అవకాశం కల్పించమని కోరామని వివరించారు. పోలింగ్ సజావుగా జరగడానికి తీసుకుంటున్న జాగ్రత్తలను పవర్ పాయింట్ ద్వారా అధికారులకు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు ఐవీ శెట్టి, ఆర్‌వీవీ రోహిణీ దేవి, కె.లక్ష్మీ కల్యాణి, ఎంపీడీఓలు పి.నరసింహప్రసాద్, పి.పద్మజ, ఎస్.శ్రీనివాస్ దొర, ఎలక్షన్ డీటీ ఎం రామ్‌ప్రసాద్, సిఐ ఎన్.రజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఆచంటలో శాంతి భద్రతలపై సమీక్ష నిర్వహిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్‌ఓ స్వామినాయుడు

వైఎస్సార్ సీపీని మరోసారి గెలిపించాలి

నరసాపురం: నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పెద్ద ఎత్తున కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజును గెలిపించాలని ముదునూరి సతీమణి శారదావాణి ప్రజలను కోరారు. భర్త గెలుపు కోరుతూ శారదావాణి పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం ఆమె పట్టణంలోని 30వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, స్థానిక కౌన్సిలర్ అడిదల శ్యామల, అడిదల శరత్, కౌన్సిలర్లు కావలి రామసీత, ద్వారా దుర్గాభవానీ, సోమరాజు దుర్గాభవానీ తదితరులు ఉన్నారు.

యర్రంశెట్టివారిపాలెంలో

నరసాపురం రూరల్: తన తండ్రి ముదునూరి ప్రసాదరాజుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మరోమారు గెలిపించాలని కోరుతూ తనయుడు ముదునూరి శ్రీకృష్ణంరాజు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. మంగళవారం మండలంలోని యర్రంశెట్టివారిపాలెంలో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ మనందరి సంక్షేమం కోసం పనిచేసే వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోమారు గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.


30వ వార్డులో ప్రచారం చేస్తున్న శారదావాణి


పెనుగొండలో ప్రచారం నిర్వహిస్తున్న నరేష్ రాజు

అన్ని వర్గాలకు సమన్యాయం

పెనుగొండ: వైఎస్సార్ సీపీ పాలనలో అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమన్యాయం చేశారని మాజీ మంత్రి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్ రాజు అన్నారు. మంగళవారం పెనుగొండ లోని 17, 18, 19 వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధితో పేదల సంక్షేమానికి సీఎం జగన్ మరోసారి విజయాన్ని అందించాలని కోరారు. ఎంపీపీ పుతినీడి వెంకటేశ్వరరావు, పోదూరి రామయ్య, ఆకిసెట్టి చంటి, కుడిపూడి సుబ్రహ్మణ్యం, బల్ల చిన్న, కాపిశెట్టి మణికంఠ, గంగ్రోతు రాజేష్ పాల్గొన్నారు.

గుడాల గోపి విజయమే లక్ష్యం

పోడూరు: పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమరోత్సాహంతో సైనికుల్లా పనిచేయాలని మండల కన్వీనర్ పీతాని చిన్నా పిలుపునిచ్చారు. పెనుమదం గ్రామంలో మంగళవారం మండలస్థాయిలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మండల కన్వీనర్ చిన్నా మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో గుడాల గోపిని ఎమ్మెల్యేగా గెలిపించి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, వైస్‌ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ డీటీడీసీ బాబు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు బాబి పాల్గొన్నారు.

మాజీ మంత్రి రంగనాథరాజును కలిసిన గోపి


మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుతో మాట్లాడుతున్న పాలకొల్లు వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడాల గోపి

పోడూరు: వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మంగళవారం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. గోపి బుధవారం ఉదయం పాలకొల్లులో నామినేషన్ దాఖలు చేయనున్నారు. పోడూరులో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజును కలిసి నామినేషన్ దాఖలు కార్యక్రమానికి విచ్చేయాలని ఆహ్వానించారు.

గుడాల గోపి నామినేషన్‌కు తరలిరావాలి

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) బుధవారం ఉదయం 10 గంటల 48 నిమిషాలకు మునిసిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబు పిలుపునిచ్చారు. పాలకొల్లు మండలం పూలపల్లిలో శేషుబాబు నివాసంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 8గంటలకు పూలపల్లి అంబేడ్కర్ విగ్రహం నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు.గోపి నామినేషన్ కార్యక్రమంలో పాలకొల్లు పట్టణ, మండలం, యలమంచిలి, పోడూరు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలి రావాలని శేషుబాబు కోరారు. సమీక్షా సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స ఏసురాజు, పార్టీ గౌరవాధ్యక్షుడు ఎం మైఖేల్‌రాజు, వైస్ ఎంపీపీలు యన్నాబత్తుల నాగేశ్వరరావు, పడవల సునీల్‌బాబు, పార్టీ నాయకులు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, గుమ్మాపు సూర్యవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


పూలపల్లిలో మాట్లాడుతున్న టీటీడీ పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబు

గోపి నామినేషన్‌ను విజయవంతం చేయాలి

యలమంచిలి: వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) బుధవారం నామినేషన్ వేస్తున్న నేపథ్యంలో మండలంలోని 32 గ్రామాల నుంచి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాలకొల్లు తరలిరావాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాత్తూరి బుచ్చిరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 8 గంటలకు పూలపల్లి వై జంక్షన్‌కు చేరుకుని అక్కడ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు జరిగే ర్యాలీలో పాల్గొనాలని వారు కోరారు.

బెత్లహంపేటకు ఎమ్మెల్యే నిమ్మల తీరని ద్రోహం

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మురికివాడగా గుర్తింపు పొందిన బెత్లహంపేటకు తీరని ద్రోహం చేశారని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కొండేటి వరదరాజులు ఆరోపించారు. పట్టణంలోని 18వ వార్డు బెత్లహంపేటలో మంగళవారం వరదరాజులు ఆధ్వర్యంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన 50 కుటుంబాలు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా వరదరాజులు మాట్లాడుతూ వార్డులో ప్రజలకు ఉపయోగం లేకుండా ఇతర వార్డులకు ఉపయోగపడే విధంగా వాటర్ ట్యాంకు నిర్మించి మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్యే నిమ్మల ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ బోర్డు సభ్యుడు మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ నాయకులు చిట్టూరి ఏడుకొండలు, ఖండవల్లి వాసు, చందక సత్తిబాబు, రామాంజుల పెదమధు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో భవన్స్ విద్యార్థుల జోరు


గొర్తి ఎస్ఎస్ఎన్‌డీ తేజస్వి


ఆచంట లక్ష్మీప్రియాంక


మద్దూరి వీఆర్‌పీ దీపక్

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని భారతీయ విద్యా భవన్స్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని డైరెక్టర్ ఎంఎస్ఎన్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. గొర్తి ఎస్ఎస్ఎన్‌డీ తేజస్వి 592 మార్కులు, మద్దూరి వీఆర్ దీపక్ 575 మార్కులు, ఆచంట లక్ష్మీ ప్రియాంక 573 మార్కులు, కేతా దివ్య 564 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో ముందు వరుసలో నిలిచారని పేర్కొన్నారు. 500కి పైగా మార్కులు 10 మంది విద్యార్థులు సాధించారని వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను భవన్స్ జాయింట్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ జగదీష్ లఖాని, కేంద్ర కార్యదర్శి యూకే విశ్వనాథరాజు, వైస్‌చైర్మన్ బీహెచ్ అచ్యుత రామరాజు, పాలకొల్లు భవన్స్ కార్యదర్శి ఎస్ శ్రీరామరాజు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

CHANGE OF NAME

I, SANMANDA NAGASWARA RAO S/o. Sanmanda Achiyya, Resident of D.No.45A-2-5,Nagendrapuram,Palakol town, West Godavari District, A.P. I have changed my name from SANMANDA NAGASWARA RAO (Old name) To SANAMANDA NAGESWARA RAO(New name) Hence after all my documents and correspondence will be continue with my new name SANAMANDA NAGESWARA RAO.

ప్రకటన

నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ భీమవరం వారు నాకిచ్చిన సంజాయిషీ ప్రకారం శ్రీమతి గుంటకర రోజా భర్త శివశంకర్ మార్టుగేజ్ చేయడానికి అంగీకరించారు. సదరు ఆస్తిపై ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నా ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో తెలియజేయవలెను. తరువాత వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు. మొగల్తూరు సబ్‌రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నం. 1525/2014, ఆర్.యస్.నం.248/1లో 188-6చ.గ. చినమామిడిపల్లి నరసాపురం స్థలానికి హద్దులు: తూర్పు: ఉమ్మడి దారి, పడమర: బళ్ల వెంకట సత్యనారాయణ స్థలం, ఉత్తరం: పర్తినీడి శ్రీనివాసరావు స్థలం, దక్షిణం: ఉమ్మడి దారి.

పి.డి.యస్.వి.బాలాజీ బి.కాం.,బి.ఎల్., అడ్వకేటు, పాలకొల్లు, సెల్ : 94904 88732

